సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,30 ఏప్రిల్ 2024


## నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చిన ప్రభుత్వం వైసిపి -ఆదిలక్ష్మి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని, అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి నియోజకవర్గంలో మునిపెన్నడు జరిగిన అభివృద్ధి జరిగిందని, ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని ఎమ్మెల్యే సతీ మణి ఆదిలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని కుతుకులూరు గ్రామంలో ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆదిలక్ష్మికి మహిళలు అడుగడుగున హారతులు పట్టారు. అభివృద్ధి, సంక్షేమాలను చూసి ఓటు వేయాలని కోరారు. ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానన్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ప్రజలకు వైఎస్ఆర్సిపి మేనిఫెస్టో వివరించారు. ప్రజలకు సుపరి పాలన అందాలంటే వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా డా. గూడూరు శ్రీనివాస్, అసెంబ్లీ అభ్యర్థిగా సత్తి సూర్యనారాయణ రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో పవన్



- పిఠాపురం మండలంలోని పలు గ్రామాల మీదుగా భారీ ర్యాలీ
- అడుగడుగునా పవన్ కళ్యాణ్‌కు జననీరాజనం









**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** పిఠాపురం మండలంలోని పలు గ్రామాల మీదుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ రోడ్‌షో నిర్వహించారు. పిఠాపురం మండలంలోని పి.దొంతమూరు, వెల్దుర్తి, జములపల్లి, నరసింగపురం, లక్ష్మీనరసాపురం, విరవాడ, విరవ, మల్లం, జల్లూరు, ఎఫ్.కె.పాలెం, కుమారపురం వరకు పవన్ కళ్యాణ్ రోడ్ షో సాగింది. ప్రతి గ్రామంలోనూ పెద్దయెత్తున మహిళలు పవన్ కళ్యాణ్నుఉ చూసేందుకు పోటీ పడ్డారు. జనసేన, టిడిపి, బిజెపి శ్రేణులు పవన్ వెంట భారీర్యాలీనిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా పెద్దయెత్తున ప్రజలు రోడ్డుపై బారులు తీరారు.

పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గాజు గ్లాసు గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని, దేశం మొత్తం పిఠాపురం వైపు చూసేలా అభివృద్ధిపథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగాలు కల్పించేవిధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. రోడ్ షో లో పిఠాపురం మండల పరిధిలోని గ్రామాల ప్రజలు చూపించిన ఎనలేని ప్రేమాభిమానాలు ఎన్నటికి మర్చిపోను అన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున టిడిపి శ్రేణులు ఈ రోడ్ షోలో పాల్గొన్నారు. ప్రతి గ్రామంలోనూ బిజెపి, టిడిపి, జనసేన శ్రేణులు పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికారు. విరవాడ గ్రామంలో భారీ క్రేన్‌తో గజమాల వేసి పవన్‌కు అపూర్వ స్వాగతం పలికారు. ఎఫ్.కె.పాలెం జంక్షన్ కందరాడ గ్రామం వద్ద జనసేన నాయకులు పిల్లా శ్రీధర్, పిల్లా శివశంకర్ ఆధ్వర్యంలో భారీ బాణసంచా కాల్చి పవన్‌కు స్వాగతం పలికారు. వారి ఆధ్వర్యంలో పెద్దయెత్తున యువత, మహిళలు పవన్‌ను పూలమాలలతో సత్కరించారు .ప్రకటించిన సమయం కంటే భారీ ఆలస్యమైనా ఎక్కడికక్కడ ప్రజలు మండుటెండలోనూ పవన్ కళ్యాణ్ కోసం ఎదురు చూశారు. రోడ్ షో అనంతరం పవన్ కళ్యాణ్ మరో బహిరంగ సభకు హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్ళారు. పవన్ కళ్యాణ్ రోడ్ షోకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయడంతో జనసేన నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విజయం తమదేనని, వార్ వన్‌సడేనని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి వేణు సమక్షంలో వైసిపికి చేరికలు



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** శాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన పలువురు మంత్రి, వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ, వై.ఎస్.ఆర్ సి.పి నాయకులు రేలంగి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో శాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన పసల సత్తిబాబుతో పాటు ఆయన మిత్ర బృందం పసల గంగరాజు, పసల సూర్యచంద్ర రావు, దాసరి విష్ణు,రేలంగి రాజు, కొయ్యన సత్య శ్రీమన్నారాయణ, గండిబోయిన రమేష్, పిల్లి విక్కీ, కె.వీరన్న, ఎస్ కె అక్బర్, పెద్దింటి శివ, దుబసి కోటేశ్వరరావు,లక్కవరపు తరుణ్ కుమార్,వల్లిరెడ్డి శివ, కొండమూరి సత్తిబాబు తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారందరికీ మంత్రి వేణు కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆ కష్టాలను కడతెర్చేందుకు తోడుగా ఉంటామన్నారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించామన్నారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క పథకమైన అందిందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్నా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని మంత్రి వేణు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేలంగి పెద్ద సత్యనారాయణ, వేముల యేసుబాబు, సత్యనారాయణ, బోమ్మి శ్రీను,గోరెల రమణ,సూరంపూడి సుబ్రహ్మణ్యం,పుచ్చా గోవింద రెడ్డి బ్రదర్స్,రుంకాని రవి కుమార్,బత్తిన అప్పారావు, గుబ్బల బాల,ప్రభు,వడిసిల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం నుంచి క్షత్రియ సామాజిక వర్గీయులు టిడిపిలో చేరిక



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** జగన్‌మోహన్‌రెడ్డి అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలతో విసుగెత్తిన ఆత్రేయపురం గ్రామానికి చెందిన క్షత్రియ సామాజికవర్గీయులు సోమవారం వైసీపీ పార్టీకి గుడ్‌బై చెప్పి టిడిపిలో చేరారు. గ్రామ వైసీపీ నాయకుడు అనుచరుడైన మాజీ నీటి సంఘం అధ్యక్షుడు వేగేశ్న లక్ష్మీపతిరాజు మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరితోపాటు వేగేశ్న విశ్వనాథ రాజు, నాగరాజు, సుబ్బరాజు, ముదునూరి వెంకట సోమరాజు, ముదునూరి వెంకట రామకృష్ణవర్మ, అగ్రహారపు గోపాలం, బాపిరాజు తదితరులు టిడిపి పార్టీలో చేరారు. వారికి కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. రాష్ట్రానికి విదేశీ కరెన్సీ తీసుకువచ్చే రొయ్యలు, చేపల చెరువులను కూడా జగన్‌మోహన్‌రెడ్డి వదలలేదని దుయ్యబట్టారు. రొయ్యలచెరువులు నిర్వహించలేని విధంగా వారిని అనేక ఇబ్బందులకు గురిచేశారని, అందుకు తగిన మూల్యం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చెల్లించక తప్పదని అన్నారు. కొత్తపేట అసెంబ్లీ, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గాలలో టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ ఛైర్మన్ తోటకూర సుబ్బరాజు, వేగేశ్న ప్రసాద్‌రాజు, సాగి చక్రవర్తి, ముదునూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వృద్ధుల ప్రాణాలతో చెలగాటమాడుతోంది



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం సామాజిక ఫించను పంపిణీలో వృద్ధుల ప్రాణాలతో చెలగాట మాడుతోందని మెర్లపాలెం గ్రామ సర్పంచ్ మెర్ల రాము ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెల సామాజిక ఫించన్లు ప్రభుత్వం బ్యాంకు ఖాతాలో జమ చేసేందుకు ప్రయత్నం చేయటం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులైన అంగన్‌వాడీ కార్యకర్తలతో పెన్షన్ పంపిణీ చేసేందుకు అవకాశం ఉన్నా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి లబ్ది చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జవహర్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బ్యాంక్ ఖాతాలో లబ్దిదారులకు పించను సొమ్ములు వేయడం వలన ఆ మొత్తాన్ని డ్రా చేసుకునేందుకు వృద్ధులు బ్యాంకుల వద్ద క్యూలైన్‌లో నుంచుని వేసవితాపంతో వడదెబ్బతో మృత్యువాత పడే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. బ్యాంకులు లేని గ్రామాలలో లబ్దిదారులు ఇతర గ్రామాల్లో ఉన్న బ్యాంకులకు వెళ్ళి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు సామాజిక ఫించన్లు డ్రా చేసుకుని వచ్చేందుకు అనేక ప్రయాసలు పడవలసి వస్తుందని అన్నారు. లబ్దిదారులు అందరికీ ఇంటింటికీ ఫించన్లు పంపిణీ చేయాలని మెర్ల రాము డిమాండ్ చేశారు.

## పవన్ కళ్యాణ్ రోడ్ షో





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం చందుర్తి సెంటర్ నుండి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సోమవారం పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ ఆధ్వర్యంలో గొల్లప్రోలు మండలం నుండి పిఠాపురం వైపుగా వన్నెపూడి గోకివాడ మీదుగా రోడ్ షో నిర్వహిస్తూ పిఠాపురం చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ వెంట పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ పిల్లా శివశంకర్‌తోపాటు డాక్టర్ శ్రీధర్ మిత్రమండలి సభ్యులు, జనసేన పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్దయెత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.

## బొబ్బర్లంక నుండి నార్కెడిమిల్లి వరకు బండారు ప్రచారం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ సోమవారం కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు చేపట్టిన ప్రచారానికి అభిమానం పరవళ్ళు తొక్కింది. గౌతమి వశిష్ట గోదావరి మధ్యనున్న గ్రామాలైన బొబ్బర్లంక, పేరవరం, రాజవరం, వెలిచేరు, వద్దిపర్రు,నార్కెడిమిల్లి గ్రామాల్లో బండారు సత్యానందరావు టిడిపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. గ్రామాల్లో బండారుకు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు మంగళహారతులతో పూలతో ఘనస్వాగతం పలికారు. జననీరాజనం పలికారు. బొబ్బర్లంకలో టిడిపి కార్యకర్త బహూకరించిన చేపల దండ విశేషంగా ఆకట్టుకుంది. ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు ముదు నూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), టిడిపి నాయకులు ముళ్ళపూడి భాస్కరరావు, జల్లి కామేశ్వరరావు, చిటికెన సత్యనారాయణ, జానా ఆంజనేయులు, బ్రహ్మానందం, బ్రహ్మయ్య చౌదరి, సూరిబాబు, కవల సత్తిబాబు, కొప్పుల వెంకటేశ్వరరావు, అయినం అప్పారావు, జుజ్జువరపు హరిబాబు, శ్యామల, వజ్రకుమార్, ఆకుల గణేష్ పాల్గొన్నారు.

## రూరల్‌లో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు -గోరంట్ల



రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : 17వ వార్డు నందు తెలుగుదేశం, జనసేన, బిజెపి,ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ గోరంట్ల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారి కుమార్తె కంఠమనేని శిరీష పాల్గొన్నారు. అనంతరం వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ కి మద్దతుగా పలువురు టీడీపీ పార్టీ లో చేరడం జరిగింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతులు మీదుగా వాసంశెట్టి దుర్గారావు, పురుషోత్తమ్, ఈశ్వర్ తేజ, కె. సూరిబాబు,కందనాల సూరి,జమ్మలముడి పురుషోత్తం,తదితరులను పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17 వ వార్డ్ టీడీపీ నాయకులు వార్డ్ ఇంచార్జి రొంపిచర్ల యాంటోనీ దాస్, కొప్పిశెట్టి వెంకట్రావు, నడిశెట్టి వెంక్రట్రావు, పితాని మల్లేశ్వరి సారథ్యంలో నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ దళితుల ద్రోహి జగన్ మోహనరెడ్డి గత వైసీపీ ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి 27 పథకాలను రద్దు చేసిందన్నారు. సబ్ ప్లాన్ నిధులు దారి మల్లించారాని ద్వారా వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ కి మద్దతుగా పలువురు టీడీపీ పార్టీ లో చేరడం జరిగింది.

దళితులపై దమనకాండ చేస్తూ ఎందరినో చంపి దళితులను నిరంకుశత్వంగా అణిచివేసిన సంఘటన లు అనేకం అని ఉదాహరణకి వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ చంపి డోర్ డెలివరీ చేసారు. విశాఖపట్నంలో డాక్టర్ సుధాకర్ నీ కరోనా సమయం లో మాస్క్ లు అడిగినందుకు హింసించి మరీ చంపరానీ ఇలా చూసుకుంటూ పోతే వైసీపీ పార్టీ యొక్క నియంత పాలనను గద్దె దింపితే గాని ఆంధ్రప్రదేశ్ రాష్టానికి పట్టిన దరిద్రం పోదని గోరంట్ల అన్నారు మళ్ళీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్ని నవ్యంధ్రప్రదేశ్ గా.. మార్పు చెందాలి అంటే అది కేవలం టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వానికే సాధ్యం అని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఎస్.సి, ఎస్.టి పథకాలను అమలు చేస్తామని ఎస్.సి, ఎస్.టి నిధులకి కేటాయించిన నిధులనుఅర్హులైన వారందరికీ అందే విధంగా ప్రణాళిక రాచిస్తామని ఆయన తెలిపారు ఇవన్నీ జరగాలి అంటే అందుకు ప్రజలు కూడా కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపలని టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నాని మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకి పార్లమెంట్ అభ్యర్థి దగ్గిబాటి పురందేశ్వరి కమలం గుర్తుకు ఓటు వేసి అకండ మెజారిటీ తో గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రూరల్ మండల అధ్యక్షులు మత్సేటి ప్రసాద్,స్థానిక టీడీపీ నాయకులు టేకుముడి ఆదిలక్ష్మి,కడవలు దుర్గాప్రసాద్, రాణి ధనలక్ష్మి, లోకేశ్వరి, హరిత, శ్రీదేవి, సునీత, .రావణమ్మ, రావణమ్మ, కొమ్మోజు భీమ్ శంకర్, బొగ్గుల దిబ్బ యూత్, జనసేన నాయకులు, బీర ప్రకాష,పీత వెంకటలక్ష్మి, మట్టపర్తి,రమాదేవి సత్యనారాయణమ్మ , మూడే దివ్య మూడే మూర్తి,. శ్రావణి సంతోషి, డోలు రాణి, బీజేపీ నాయకులు అడపా వరప్రసాద్ పాల్గొన్నారు.

# బీసీల ఐక్యత చాటుదాం..

- రాజమండ్రి ఎంపీ, అర్బన్, రూరల్ వైసీపీ అభ్యర్థులను గెలిపిద్దాం
- శెట్టిబలిజ గౌడ ఆత్మీయ కలయిక సదస్సు పిలుపు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వచ్చే నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో బీసీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి బీసీల సత్తాను చాటాల్సిన సమయం ఆసన్నమైందని శెట్టిబలిజ గౌడ సామాజిక వర్గ అగ్రనేతలు పిలుపునిచ్చారు. నగరంలోని లాలా చెరువు హోండా షోరూమ్ ఎదురుగా గల వీధిలో ఆదివారం రాత్రి భారీ ఎత్తున 'శెట్టిబలిజ గౌడ ఆత్మీయ కలయిక' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు వాసంశెట్టి గంగాధర్, మార్గాని నాగేశ్వరరావు, పాలిక శ్రీనివాస్, కడలి వెంకటేశ్వర రావు, గుత్తుల వీరబ్రహ్మం, గూడా రాధిక తదితరులు హాజరయ్యారు. అలాగే ముఖ్య అతిథులుగా రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాజమండ్రి సిటీ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ఏడున్నర దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం, ఏ పాలకుడూ బీసీల సంక్షేమం, ఉన్నతి కోసం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు సమాజంలో గౌరవం, రాజకీయంగా ప్రోత్సాహం, ఆర్థికంగా సహకారం ఇస్తూ భుజం తట్టి ప్రోత్సహిస్తున్న జగనన్న వెంటే బీసీ సామాజిక వర్గీయులం ఉంటామని సమావేశంలో బీసీలంతా శపథం చేశారు. రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాజమండ్రి సిటీ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్, రాజమండ్రి రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపైనా ఉందని బీసీ నేతలు పిలుపునిచ్చారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ ఇంటి పెద్ద కొడుకునై సేవలందిస్తా అన్నారు. ఎంపీగా రాజమండ్రి నగరానికి చేసిన అభివృద్ధిని వివరించారు. మీ అందరి దీవెనలు, మద్దతుతో ఎమ్మెల్యేగా గెలిస్తే రాజమండ్రి నగర రూపురేఖలు మారుస్తా అన్నారు. బీసీల గౌరవాన్ని మరింత ఇనుమడింప జేస్తానని మాటిచ్చారు. రాజమండ్రి లోక్‌సభ, సిటీ, రూరల్ నియోజకవర్గాలలో బీసీ అభ్యర్థులను ఎన్నికల బరిలో జగనన్న నిలబెట్టారంటే మన ఐక్యతపై ఆయనకున్న నమ్మకం అని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముగ్గురినీ గెలిపించాలన్నారు. రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ స్ఫూర్తితో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టానని, వైఎస్సార్ ఆశయాలు, జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు తగ్గట్టుగా ప్రజా సేవ అందిస్తా అన్నారు.

## నూరుశాతం పోలింగ్ లక్ష్యం - కమీషనర్ పద్మావతి



పెద్దాపురం, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక పద్మనాభ కాలనీలో నూరుశాతం పోలింగ్ లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఎంసిసి కన్వీనర్ మరియు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి మన ఓటు చాలా విలువైనదని, ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని, ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఓటు హక్కుపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక మహిళా ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం నియోజకవర్గంలో 2,15,095 మంది ఓటర్లు

**- స్త్రీలు 1,09,294, పురుషులు 1,05,788**

**- ఆర్వో సీతారామారావు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలో 2,15,095 మంది ఓటర్లు ఉన్నారని, నియోజకవర్గ ఆర్వో జె.సీతారామారావు ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పెద్దాపురం రూరల్‌లో పురుషులు 30,130, స్త్రీలు 29,919, పెద్దాపురం పట్టణంలో పురుషులు 19,734, స్త్రీలు 21,537, సామర్లకోట రూరల్‌లో పురుషులు 34,826, స్త్రీలు 35,332, సామర్లకోట పట్టణంలో పురుషులు 21,098, స్త్రీలు 22,506, ఇతరులు 13మంది కలరని ఆర్వో తెలిపారు.

# కాపుల సంక్షేమానికి జగనన్న పెద్దపీట

**- వైకాపా కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు తొగరు మూర్తి**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద కాపులకు అనేక సంక్షేమ పథకాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మొట్టమొదటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు తొగరుమూర్తి అన్నారు.

గొల్లపాలెం గ్రామంలో దేగల అబ్బు కళ్యాణమండపం కాజులూరు మండలం కాపు నాయకుల సమావేశం తొగరుమూర్తి ఆధ్వర్యంలో బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తొగరు మూర్తి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇవ్వని హామీ కాపు నేస్తం పథకం పెట్టి రాష్ట్రంలో మూడు లక్షల 38 వేల 792 మందికి కాపు మహిళలకు ఈ ఐదు సంవత్సరాల కాలంలో 40 సంవత్సరాలు నిండిన కాపు మహిళలకు సంవత్సరానికి 15 వేల రూపాయలు, ఐదు సంవత్సరాలలో 75 వేల రూపాయలు మధ్యవర్తులు లేకుండా అందించిన మొత్తం 2609 కోట్లు, రామచంద్రపురం నియోజకవర్గంలో 5,000 మందికి పైగా కాపు మహిళలు లబ్ది పొందారని తెలిపారు. నియోజకవర్గంలో దశాబ్దాల కాలం క్రితం నుంచి ఇంటి స్థలం లేని పేద కాపులు ఈరోజు వేలమందికి సొంత స్థలం మా కాపు ఆడపడుచుల పేరు మీదుగా వచ్చిందన్నారు. పేద కాపు కుటుంబాలకు అమ్మఒడి, విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ, నాడు-నేడు బడులలో వేలాది పేదకాపు కుటుంబాల పిల్లలు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకుంటున్నారన్నారు. కంప్యూటర్లు కొనుక్కోలేని స్థితిలో ఉన్న పేద కాపు పిల్లలకు కంప్యూటర్లు అందించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి జగన్ అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో వాలంటీర్లుగా, సచివాలయం ఉద్యోగులుగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఈరోజు అనేక కంపెనీలలో పనిచేస్తున్న కాపు యువతీయువకులకు జీవనం ఉందని, అది మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలనే వచ్చిందన్నారు. రైతు భరోసా, డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించి కాపులలో రైతులకు, కాపు మహిళలకు వృద్ధాప్యపు ఫించన్లు ఇచ్చి ఎనలేని మేలు చేస్తున్న వ్యక్తి జగన్ అన్నారు.

రామచంద్రపురం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున శాసనసభ్యుడుగా పిల్లి సూర్యప్రకాష్‌ని, అమలాపురం పార్లమెంటు సభ్యులు రాపాక వరప్రసాద్‌ని కాపు కుటుంబ సభ్యులందరూ మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కాపు సమావేశం తీర్మానం చేసింది. కార్యక్రమంలో కాపు నాయకులు కాజులూరు యాళ్ళ ధనరాజు, వంగా రంగా, యాళ్ళ సత్తిబాబు, యాళ్ళ నరసింహం, తలాటం వీరన్న, తిప్పరాజుపాలెంకు చెందిన యాళ్ళ శ్రీనివాస్, కాజులూరు మండల వైస్ ఎంపిపి పెద్దిరెడ్డి రమణ, చేదువాడ ఎంపిటిసి ఆనాల సీతమ్మ, అంద్రంగి ఎంపిటిసి మట్టా వెంకటరమణమ్మ, మట్టా బాబు, కేసన బాబు, పెనుమల్ల సలాది రమణ, బాబులు, శీల కుంచనపల్లి సుబ్బారావు, ఎంపిటిసి నానాజీ, కోన బాబూరావు, దేగలపేట నాగబాబు, దేగల సతీష్, బోండా దుర్గాప్రసాద్, జగన్నాథగిరి నల్లా చినబాబు, పెదలంక గ్రామానికి చెందిన నిమ్మకాయల సూరిబాబు, మంజేరు పుణ్యమంతుల వెంకన్న, గండి నాగేశ్వరరావు, దుగ్గులూరు వేపకాయల సాయి జగదీష్, కుయ్యేరు చోడిశెట్టి కాశి, చాగంటి కొండయ్య, కర్రి అబ్బు, అయినవిల్లి అబ్బు, బందనపూడి రాజేంద్రప్రసాద్, తలాటం బాబులు, గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో కాపు నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు, ఎమ్మెల్సీ అభ్యర్థి మండపేట వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు అభిమానులు, రామచంద్రపురం నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్, ఎంపి అభ్యర్థి రాపాక వరప్రసాద్‌కి తమ సంపూర్ణ మద్దతు తెలియచేశారు.

## రాక్షసపాలన అంతం కావాలి.. కూటమి అధికారంలోకి రావాలి

**- ముప్పా శ్రీనివాస్**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూటమి విజయం సాధిస్తే రాక్షసపాలన అంతమవుతుందని, ప్రతిఒక్కరు ఓటు ద్వారా సైకో జగన్‌ని ఇంటికి పంపించాలని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పా శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక గ్రామపంచాయితీ బొజ్జిగుప్ప గ్రామంలో అరకు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ముప్పా శ్రీను మరియు తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ పుట్టి రమేష్, తెలుగు యువత కార్యదర్శి వల్లభనేని చందు, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ గోడేటి రవికుమార్, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం గిరిజన గ్రామాల్లో జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకాలు, అన్యాయాలు తప్ప అభివృద్ధి శూన్యం అని, చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమాలు రాష్ట్ర ప్రజలకు అందుతాయని అన్నారు. కూటమి అభ్యర్థులు అయిన కొత్తపల్లి గీత, మిరియాల శిరీష దేవిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్తపై ఉందని, దాని కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఊకే ముత్తయ్య, తుర్రం సూర్యం, ముప్వ రాము, మోడి సతీష్ కుమార్ నాయక్, కోడి కాంతారావు, సోయం సుకురం, శ్రీరామ్, ఉకే రవి, రాసబండి ముత్యాలు, దాడి రమేష్, పెద్దినేని వెంకటేశ్వర్లు, ఆనుగోజు మురళి, సీసం వెంకటేశ్వర్లు, ఉకే బాయమ్మ, బాలరాజు లక్ష్మణ్, గుండి వెంకటేశ్వర్లు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### గోరింటలో విస్తృతంగా టిడిపి అభ్యర్థి రాజప్ప ప్రచారం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింటలో సోమవారం సాయంత్రం పెద్దాపురం ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప ఎంపిటిసి పచ్చిపాల సతీష్, టిడిపి నాయకులు పచ్చిపాల సత్తిబాబు, టిడిపి యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్‌ల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే చినరాజప్ప గ్రామంలో ఇంటిటికి వెళ్ళి టిడిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌లకు ఓటు వేయాలని అభ్యర్ధించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని, వచ్చిన వెంటనే పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగుల పెన్షన్ 6వేలు, వలంటీర్‌కు 10వేలు, మహిళలకు నెలకు 1500, మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు, తల్లికి వందనం ఒకొక్క బిడ్డకు రూ.15వేలు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, రైతులకు ఏటా రూ.20వేలు, 20 లక్షల ఉద్యోగాలు, మెగా డిఎస్సీకి మొదటి సంతకం చేయడం జరుగుతుందని, రాజప్ప తెలిపారు. కావున కూటమి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి మాజీ డైరెక్టర్ పచ్చిపాల దొరబాబు, కర్రి చంటిబాబు, జువ్వల దుర్గబాబు, పచ్చిపాల శ్రీదొరబాబు, పచ్చిపాల యేసు, పచ్చిపాల చిట్టిబాబు, ఇంటి చంటిబాబు, పచ్చిపాల సూర్యమూర్తి, విరియాల లచ్చబాబు, మాదిరెడ్డి వెంకటేష్, వంగల పూడి త్రిమూర్తులు, జువ్వల శ్రీనివాస్, జువ్వల నారాయణరావు, పచ్చిపాల రాజుబాబు, అధిక సంఖ్యలో మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా గ్రామంలో గల కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చినరాజప్ప నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రాజప్ప, రంగనాగ్‌లకు హారతులతో స్వాగతం పలికారు.

## ఇంటింటికీ వెళ్ళి పించన్ల పంపిణీకి ప్రణాళిక

**- 6885 మందికి బ్యాంక్ అకౌంట్‌లో జమ**




**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సోమవారం మండలంలోని అందరు పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో ఎంపిడివో బి.కృష్ణమోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడివో కృష్ణమోహన్ మాట్లాడుతూ మే నెలలో 1వ తేదీ నుండి 5వ తేదీవరకు 23 సచివాలయాలలో పించన్ల పంపిణీ చేయాలని ఆదేశించారు. మండలంలో 6885 పించనుదారులకు నేరుగా ఆధార్‌తో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్‌లో రూ.3వేల వంతున జమ చేయడం జరిగిందని, వారు బ్యాంకులో, ఎటిఎంల ద్వారా ఎప్పుడైనా నగదు పొందవచ్చన్నారు. మిగతా 2678 పించనుదారులకు సచివాలయం ఉద్యోగులు వారి ఇంటింటికీ వెళ్ళి మే 1 నుండి 5 వరకు పించన్లు పంపిణీ చేసేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని కార్యదర్శులను, వెల్ఫేర్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఏ ఒక్క పించనుదారుడు సచివాలయం వద్దకు రావాల్సిన అవసరం లేదన్న విషయం పించనుదారులకు టామ్‌టామ్ ద్వారా తెలియపరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడివో బి.కృష్ణమోహన్, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, మృదుల, కనకమ్మ, సచివాలయం సిబ్బంది స్పందన, నాగేశ్వరి, మాధవి, సంతోష్, లలిత, తులారాణి తదితరులు పాల్గొన్నారు.

### 75 శాతం మందికి బ్యాంకు ఖాతాల్లో పించన్లు జమ

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 2024 మే, జూన్ నెలలకు సంబంధించి సామాజిక భద్రతా ఫించన్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిబిటి సిస్టం ద్వారా 75 శాతం మందికి నేరుగా వారి ఆధార్ లింక్ కాబడిన బ్యాంక్ అకౌంట్‌లకు జమ చేస్తామని రంపచోడవరం ఎంపిడివో హరికృష్ణ సోమవారం తెలిపారు. మిగిలిన 25 శాతం మంది పింఛనుదారులకు డోర్ టు డోర్ పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ముఖ్యంగా దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచంబారిన పడిన పింఛనుదారులకు పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం కార్యదర్శులు ద్వారా వారి ఇళ్ల వద్దకు వచ్చి చెల్లింపులు చేస్తారని తెలిపారు.

పింఛనుదారులు ఎవరూ గ్రామ సచివాలయాలకు, గ్రామ పంచాయితీ కార్యాలయాలకు రావద్దని ఎంపిడివో హరికృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వేసవికాలం అయినందున ఎండ తీవ్రత, వడగాల్పులు ఎక్కువగా ఉన్నందున పింఛనుదారులు ఇంటివద్దే ఉండి ఫించన్లు పొందాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఓటు హక్కుపై విస్తృత ప్రచారం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పెద్దాపురం మండలం, కట్టమూరు నందు ఎంసిసి కన్వీనర్ మరియు ఎంపిడిఓ ఎం.ఉషారాణి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి మన ఓటు చాలా విలువైనదని, ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని, ఆమె పిలుపునిచ్చారు.

అలాగే స్వీప్ లక్ష్యం నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎల్.రాధాకృష్ణ, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, లక్ష్మణరావు, మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఎన్నికల వ్యయం నమోదు

**- వ్యయ పరిశీలకులు ఆసిఫ్ సూచన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎ.ఆసిఫ్ ఆదేశించారు. సోమవారం ఆయన నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో కాకినాడ సిటీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ కార్యాలయాన్ని రిటర్నింగ్ అధికారి జె. వెంకటరావు, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ ఎన్నికల వ్యయాన్ని నమోదు చేసే విభాగాన్ని, రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులు చేసే ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా రికార్డు చేయాలని ఆదేశించారు.

**కౌంటింగ్ సెంటర్ పరిశీలన :** ఎన్నికల పరిశీలకులు ఎస్.గణేష్ సోమవారం జెఎన్టీయుకె ఆవరణలోని సివిల్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ చేపట్టిన ఏర్పాట్లనుఉ, భద్రత చర్యలను పరిశీలించారు. ఎన్నికలకు ముందురోజు, ఎన్నికలు జరిగే రోజున తీసుకోవాల్సిన చర్యలు, కల్పించాల్సిన సదుపాయాలపై సూచనలు ఇచ్చారు. ఇందుకు సంబంధించి చేసిన ఏర్పాట్లను ఆర్వో జె.వెంకటరావు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, ఎఆర్వో చల్లన్నదొర, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్ తదితరులు ఉన్నారు.

# అందరి మద్దతు టీ టైం ఉదయ్ కే

**- గ్లాసు గుర్తు మీద ఓటు వేసి అఖండ మెజార్టీ ఇవ్వండి - కొవ్వాడ, సర్పవరంలో జనసైనికులు ఇంటింటి ప్రచారం**

**- మ్యానిఫెస్టో ఇస్తూ పవన్, చంద్రబాబు పథకాలపై ప్రచారం**

**- జనసేన కాకినాడ పార్లమెంటు కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే టి.వి.రామారావు**







**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కూటమి పార్టీల కాకినాడ ఎంపి అభ్యర్థి టీ టైం ఉదయ్ శ్రీనివాస్ అఖండ మెజార్టీతో గెలుపు ఖాయమని, కాకినాడ జిల్లా ఎంపి నియోజకవర్గంలో అందరి మద్దతు టీ టైం ఉదయ్ కే ఉందని జనసేన కాకినాడ పార్లమెంట్ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే టి.వి. రామారావు అన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కొవ్వాడ, సర్పవరం గ్రామాలలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారాన్ని సోమవారం అనుచరులు, అభిమానులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో పవన్, చంద్రబాబు, మోదీల ఉమ్మడి కూటమిదే అధికారం వచ్చేలా దీవించాలని కోరారు.

చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.4వేలు అవ్వాతాతలకు పెన్షన్ వస్తుందని అన్నారు. సైకో పోతేనే ధరలు తగ్గుతాయని అన్నారు. కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, కాకినాడ ఎంపి అభ్యర్థి టీ టైం ఉదయ్ లకు గ్లాసు గుర్తు మీద రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీ ఇవ్వాలని, అప్పుడే మన అందరి జీవితాలు బాగుపడతాయని మాజీ ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు, టిడిపి కార్యకర్తలు పెద్దయెత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోతో ఉమ్మడి అభ్యర్థి దుర్గేష్ ఇంటింటి ప్రచారం

**- తోడుగా బూరుగుపల్లి భోగవల్లి అడుగడుగునా నీరాజనాలతో స్వాగతం**



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలిమండలంలోని సీతారామపురం, వెంకట్రాయపురం, అజ్జరం మరియు కాపవరం గ్రామాల్లో ఏప్రిల్ 28వ తేదీ ఆదివారం సాయంత్రం జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల ఉమ్మడి కూటమి నిడదవోలు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి కందుల దుర్గేష్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు నిడదవోలు నియోజకవర్గం జనసేన తెలుగుదేశం పార్టీల సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ ఉమ్మడి మేనిఫెస్టో కాపీలతో సూపర్ సిక్స్ పథకాల పాంప్లెట్లతో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరికి ఈ మూడు గ్రామాల్లోని ప్రజలు ముఖ్యంగా మహిళలు యువకులు నిరాజనాలతో స్వాగతం పలికారు. తీన్మార్ డప్పులతో యువకుల జై పవన్ కళ్యాణ్ నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణం లో కాపవరం గ్రామంలో ఇంటింటికి ప్రచారం సాగింది. పలువురు కార్యకర్తలు తమ ఇల్ల వద్ద ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులకు కార్యకర్తలకు మజ్జిగ ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లు స్వచ్ఛందంగా పంపిణీ చేశారు.

కాపవరం గ్రామంలో జనసేన నాయకులునందిప శ్రీనివాస చక్రవర్తి ఇంటి వద్ద కార్యకర్తలకు నాయకులకు అందరికీ భోజన సదుపాయం కల్పించారు.

ఈ సందర్భంగా నాయకులు అందరూ రాజమండ్రి పార్లమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థిని దగ్గుబాటి పురందేశ్వరికి కమలం పువ్వు గుర్తుపై అలాగే నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గానికి గాజు గ్లాస్ గుర్తులపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ గ్రామాల్లో భారీ సంఖ్యలో ప్రజలు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులతో పాటు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ భూపతిరాజు రవి వర్మ మండల టిడిపి అధ్యక్షులు అతికాల శ్రీను మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవి సలాది శ్రీహరి నాగిరెడ్డి నాగేశ్వరరావు వాకలపూడి వీర్రాజు ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ బొడ్డు రామాంజనేయులు నియోజవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రామాంజనేయులు క్లస్టర్ ఇంచార్జీ వాకలపూడి వీర్రాజు మండల తెలుగు యువత అధ్యక్షులు హనుమంతు సుబ్రహ్మణ్యం మాజీ వైస్ ఎంపీపీ నందిపశ్రీనివాసచక్రవర్తి పాల సత్య వీరాస్వామి నామనబాలు పువ్వల సదాశివ గోపి పువ్వల సాయి మహేష్ పోతాబత్తులశ్రీనివాసు దేవపవన్ కారుమూరిశేషుబాబు నల్లాకుల నాగేశ్వరావు క్లస్టర్ ఇంచార్జి నల్లాకుల వెంకటేశ్వరరావు తులా జాన్ పడాల శ్రీనివాసరావు కడలి సత్యనారాయణ దాసం నాగరాజు జాస్తి ప్రకాశరావు తదితర గ్రామ మండల పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



శ్రీ డి.వి.రామ్‌గోపాల్,
శ్రీమతి శైలజ దంపతులకు
ఇ.ఇ. - జలవనరుల శాఖ
ఏలేరు ఇరిగేషన్ డివిజన్,
పెద్దాపురం

ఇట్లు
ఎస్.శ్రీను, డి.ఇ.ఇ. - వై.ఐ. సబ్ డివిజన్, సామర్లకోట
కె.సురేష్, డి.ఇ.ఇ. - వై.ఐ. సబ్ డివిజన్, పిఠాపురం
ఆర్.పోచారావు, డి.ఇ.ఇ. - వై.ఐ. సబ్ డివిజన్, వట్టిగడ్డ
పి.వీరబాబు, ఏ.ఇ.ఇ. - వై.ఐ. సబ్ డివిజన్, పెద్దాపురం
జి.శ్రీనివాసరావు, ఏ.ఇ - వై.ఐ. సబ్ డివిజన్, పిఠాపురం నెం.1
ఎన్.శ్రీనివాసరావు, ఏ.ఇ.ఇ. - వై.ఐ. సబ్ డివిజన్, కిర్లంపూడి
ఎం.శివకృష్ణ, ఏ.ఇ.ఇ - వై.ఐ. సబ్ డివిజన్, పిఠాపురం నెం.2
టి.శేషగిరిరావు, ఏ.ఇ.ఇ - వై.ఐ. సబ్ డివిజన్, జగ్గంపేట
ఇ.పద్మజ, ఏ.ఇ.ఇ. - వై.ఐ. సబ్ డివిజన్, పిఠాపురం నెం.3
షేక్ ఇబ్రహీం, ఏ.ఇ.ఇ - వై.ఐ. సబ్ డివిజన్, ప్రత్తిపాడు
కె.సుధీర్ బాబు, ఏ.ఇ.ఇ. - వై.ఐ. సబ్ డివిజన్, అడ్డతీగల



# కష్టపడి పనిచేయండి

**– చెల్లుబోయిన శ్రీనుకు సిఎం జగన్ సూచన**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో వైసీపీ మంచి మెజార్టీతో గెలవాలని రాష్ట్ర వైసీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీనుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచించారు. అంబాజీపేటలో సోమవారం ఏర్పాటు చేసిన సిద్ధం సభకు విచ్చేసిన జగన్‌ను చెల్లుబోయిన శ్రీనివాస్ హెలీపాడ్ వద్ద కలిసారు. పి.గన్నవరం పరిశీలకునిగా తాను చేస్తున్న పనిని, అమలాపురం నియోజకవర్గంలో వున్న సర్దుబాట్లను ఆయన జగన్‌కు వివరించారు. ఈ పదిరోజులు మరింతగా పనిచేయాలని సిఎం సూచించారు. అమలాపురం, పి.గన్నవరం నియోజకవర్గాల్లో విజయం కోసం తీవ్రంగా పనిచేసి విజయం సాధిస్తామని శ్రీను సిఎం జగన్‌కు హామీ ఇచ్చారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సుబ్రహ్మణ్యం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని కొప్పవరం గ్రామం నందు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు అయిన నెం. 24,25 లను అనపర్తి నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. సుబ్రహ్మణ్యం సోమవారం పరిశీలించి సంబంధిత బూత్ లెవెల్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనపర్తి గ్రామం నందు ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి, అక్కడ ఉన్న సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ఎస్ ఆర్ జడ్పీ హైస్కూల్ నందు భద్రపరిచిన ఈవీఎం స్ట్రాంగ్ రూములను సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఏ విధమైన అపోహకు తావు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహిస్తామని ఆయన అన్నారు.

# మహిళల ఉన్నతి, ఔన్నత్యం కోసం బాబును మళ్ళీ రప్పిద్దాం







## – మహిళా సభలో కొండబాబు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వైసీపీ అరాచక పాలనలో మహిళలకు రక్షణ లేకుండాపోయిందని, వైసీపీ ఐదేళ్ళ పాలనలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని, ఆంధ్ర రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మహిళల ఉన్నతి, ఔన్నత్యం కోసం చంద్రబాబును మళ్ళీ రప్పిద్దాం అని ప్రతి మహిళ కోరుకుంటున్నారని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక నూకాలమ్మ మన్యం నందు సోమవారం 11 మరియు 12 డివిజన్లకు సంబంధించి మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత ఆధ్వర్యంలో మహిళల ఉన్నతి, ఔన్నత్యం కోసం బాబును మళ్ళీ రప్పిద్దాం మహిళా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దారపు సురేష్, వారి అనుచరులతో పెద్దయెత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మోసపూరిత మాయమాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధిని విస్మరించి నిత్యావసర వస్తువుల ధరలను, ఇంటి పన్నులు, కరెంటు ఛార్జీలు విపరీతంగా పెంచి, చెత్త పన్నులు వసూలు చేసి మహిళలు ఆర్థికంగా కుదేలయ్యే విధంగా దోపిడీ పాలన సాగించి, ఐదేళ్ళ కాలంలగా ఆంధ్రరాష్ట్రంలో ప్రతి మహిళను మోసం చేశాడని మండిపడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, ఆంధ్రరాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించి సంక్షేమ పాలన అందించడమే తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులు, నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయడం జరుగుతుందని, నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, తుమ్మల సునీత రమేష్, కొల్లి కుమారి, జనసేన వీరమహిళలు పిల్లారిశెట్టి రాజ్యలక్ష్మి, లాలం నాగమణి, గౌసియా బేగం, కోపనాతి నాగకుమారి, మూగు చిన్ని, ముమ్మిడి విజయలక్ష్మి, పెదపాటి కుమారి, కాదూరి రామలక్ష్మి, పడాల రమాదేవి, ఆదిలక్ష్మి, కారంపూడి స్వాతి, దుంపా సూర్యకుమారి, కదలి వరలక్ష్మి, తిరిది ఎల్లయ్యమ్మ, తొగర రవణమ్మ, బుంగా సరస్వతి, బుర్ర అప్పల నరసమ్మ, సత్యవేణి మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి శ్రేణులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## వెంకటరాయపురంలో నిడదవోలు వైయస్సార్సిపి అభ్యర్థి శ్రీనివాస్ నాయుడు ఇంటింటి ప్రచారం



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం వెంకటరాయపురం గ్రామంలో ఏప్రిల్ 29వ తేదీ సోమవారం నిడదవోలు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరాయపురం గ్రామానికి చెందిన 15 మంది టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు వార్డ్ నెంబర్, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి జాయిన్ అయ్యారు వీరికి నిడదవోలు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, మండలం జడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజన కిచ్చు, ఎంపీటీసీ,మండలం సచివాలయం ఇంచార్జ్ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కన్వీనర్ లు,గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యం - పురంధేశ్వరి

- ఎన్డీఏ అభ్యర్థులు దగ్గుబాటి, నల్లమిల్లి రోడ్ షో
- అడుగడుగున హారతులు పట్టిన ప్రజలు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ అభ్యర్థులకు గ్రామ గ్రామాన ప్రజలు హారతులు పట్టి, పూల వర్షం కురిపించారు.ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ గారి అమ్మాయి, మూలారెడ్డి గారి అబ్బాయి కలిసి నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. రోడ్ షో మండలంలోని పులగుర్త శివారు రామకోట గ్రామంలో ప్రారంభమై పెడపర్తి, కుతుకులూరు, రామవరం, మహేంద్రవాడ, పొలమూరు, అనపర్తి, దుప్పలపూడి, పీరా రామచంద్రపురం మీదుగా సాగింది. దుప్పలపూడి గ్రామంలో ఇల్లులు దగ్ధమై నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను ఎన్డీఏ అభ్యర్థులు పురందేశ్వరి, రామకృష్ణారెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. పీరా రామచంద్రపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు బిజెపి తీర్థం తీసుకున్నారు. వైఎస్ఆర్సిపికి చెందిన కర్రి బుల్లి రెడ్డి అదే గ్రామంలోని 100 కుటుంబాలకు చెందిన ప్రజలు బిజెపిలోకి చేరారు. బిజెపిలోకి చేరిన వారికి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎన్డీఏ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి పార్టీ కండువాను కప్పి పార్టీలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతో ఉందని, మార్పు తధ్యమని, ఈ ప్రభుత్వంలో అభివృద్ధికి తావు లేదని, చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేవని, మహిళలకు రక్షణ కరువైందని, పేదలకు న్యాయం జరగడంలేదని ఈ పరిస్థితులలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. గతంలో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, బైబిల్, కురాన్, భగవద్గీత కంటే తమ మేనిఫెస్టో ఎంతో పవిత్రమైందని చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి మద్యపాన నిషేధం చేయలేదని, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని, రైతులకు ధర స్థితికరణ నిధిని నెలకొల్ప లేదని, అమ్మ ఒడి సొమ్ములను కూడా తగ్గించి ఇస్తున్నారని ఇలా చెప్పుకుంటూ పోతే అనేక వాగ్దానలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోనూ, ఈ పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల్లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎన్ డి ఎ అభ్యర్థిగా నాకు, అనపర్తి అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థి సోదరుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి కమలం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రలు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నవారిపై వేటు



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలో భారతీయ జనతాపార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలకు పాల్పడుతున్న కుంజం సత్యనారాయణమ్మ, తుర్రం అశోక్, సోడి రమేష్, మోసం నరేష్, కురసం ప్రసాద్ లను పార్టీ నుంచి శాశ్వతంగా సస్పెండ్ చేస్తున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కుంజం సత్యనారాయణమ్మ, తుర్రం అశోక్ గత రెండు సంవత్సరాలుగా మహిళా మోర్చా, గిరిజన మోర్చా పదవులు అనుభవిస్తూ పార్టీ వ్యతిరే కార్యక్రమాలలో పాల్గొంటున్నారని తెలిపారు. వైఎస్సార్సీపీ, సిపిఎం, ఏవీఎస్పీ పార్టీలకు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని, బహిరంగంగానే బిజెపి పార్టీని విమర్శిస్తూ ఉన్నారని అందువల్ల వీరిని శాశ్వతంగా సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ నిబంధన పాటించని వ్యక్తులు ఎవరైనా రాజకీయాలకు పనికిరారని అందుకే ఈ చర్య తీసుకున్నట్లు వెంకయ్య తెలిపారు.

## ముక్కామల తూము సెంటర్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో తూము సెంటర్ వద్ద ఏప్రిల్ 28వ తేదీ ఆదివారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వేసవి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆకలిని , దాహాన్ని తీర్చేడమే నిజమైన దైవత్వం అని భావించి ముక్కామల గ్రామానికి చెందిన స్నేహితులు "గూడూరి రామకృష్ణ కట్టా దుర్గాప్రసాద్ ,కరెళ్ల బాలాజి, జాలాది అబ్బులు, కాలదాసి ఆంజనేయులు,వేంద్ర దుర్గా శ్రీను, వేంద్ర తిరుమలేశ్వరరావు, వేంద్ర వినాయకుడు, అత్తిలి శివ, పాల మధు,మోర్త చినబాబు ల స్నేహితులు అందరూ కలిసి ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగింది అన్నారు. వేసవికాలం అంతా ఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

## దర్శకులు ఆనంద్‌కు రంగస్థల పురస్కారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రముఖ దర్శకులు, రచయిత, రంగస్థల నటులు అయిన సామర్లకోట కు చెందిన కోరుకొండ బ్రహ్మానందం (ఆనంద్) నవయుగవైతాళికులు కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి తెలుగు నాటక రంగస్థల పురస్కారం అందుకున్నారు. కాకినాడ లోని సీతా రామరాజు స్మారక కళా వేదికలో జరిగిన 40వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ కళాకారులకు అవార్డు ప్రధానోత్స కార్యక్రమం నిర్వహించారు. దానిలో సామర్లకోటకు చెందిన ఆనంద్‌కు ముఖ్య అతిధులు కిరణ్ నేత్ర వైద్యాశాల అధినేత డా. శంకురాత్రి చంద్ర శేఖర్ ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆనంద్‌కు పురస్కారన్ని అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతకు సామర్లకోట పట్టాణానికి చెందిన చెందిన సకల కళా సమాఖ్య నాయకులు బడుగు సీతా రామరాజు (బాబి), కేతినీడి శ్రీనివాస్, కొర్లమండ వీరభద్ర రావు, శ్రీవాణి, అలమండ ప్రసాద్, సేపేని సురేష్, పెద్దాపురం, సామర్లకోట ఆర్కెస్ట్రా ఆర్థిస్ట్స్ అసోసియేషన్ నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, బొడ్డు రామారావు, మధు, ప్రసాద్, శివ, వీరబాబు, వెంకన్న, రాజు, అనంతలక్ష్మి, తదితరులు అభినందనలు తెలిపారు.

## పనసపాడులో దవులూరి చంద్రకళ ప్రచారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి దవులూరి చంద్రకళ సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సోమవారం మండు టెండను సయితం లెక్కచేయకుండా పెద్దాపురం వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబును ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. దొరబాబు భార్య చంద్రకళ ప్రసాద్‌కి మద్దతుగా రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ, సామర్లకోటకు చెందిన పలువురు మహిళా కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ వారితో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. యువ నాయకుడు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధిపరిచేందుకు సిద్ధంగా ఉన్నందున ప్రతివారు ఎమ్మెల్యేగా తన భర్తను గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ ప్రచారంలో మహిళా కౌన్సిలర్లు రెడ్డి లోవ కుమారి, గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**– సాధారణ పరిశీలకులు వివేకానందన్**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సక్రమంగా నిర్వహించడానికి సహకరించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.వివేకానందన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోటీలో ఉన్న 12 మంది అభ్యర్థులు, వారి ప్రతినిధులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సాధారణ పరిశీలకులు వివేకానందన్ మాట్లాడారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి 518 ఈవీఎంలు, 518 వివిప్యాడ్లు పంపించడం జరిగిందని, వాటిని రంపచోడవరం గిరిజన ఆశ్రమ పాఠశాల భవనంలోని స్ట్రాంగ్‌రూములో వివిశ రాజకీయ పార్టీల సమక్షంలో భద్రపరచి సీలు వేయడం జరిగిందని తెలిపారు. మే ఒకటో తారీఖున రాజకీయ పార్టీల సమక్షంలో ర్యాండమైజేషన్ చేయడం జరుగుతుందన్నిరు. పోలింగ్ ఏజెంట్లకు, కౌంటింగ్ ఏజెంట్లకు పాసులు జారీ చేయాలని ఆర్వో ను ఆదేశించారు. స్ట్రాంగ్‌రూములో సిసి టివిలు ఏర్పాటు చేయడం జరిగిందని, 24×7 ప్రతిష్టాత్మకమైన భద్రత కల్పించడం జరిగిందని వివరించారు. 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నిరు. వచ్చే నెల 3, 4, 5 తేదీలలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో కమిషనింగ్ నిర్వహించడం జరుగుతున్నారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలు వీడియోగ్రాఫింగ్ చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత మాట్లాడుతూ 399 పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల లోపు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారం చేయరాదన్నారు. మే నెల 13న ఉదయం 5.30 గంటలకు రాజీకీయ పార్టీలకు సంబంధించిన ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల పేర్లు 399 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల రోజున తప్పనిసరిగా ప్రకటించాలన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఐడి ప్రూఫ్‌లలో ఒక ప్రూఫ్‌ను చూపించి ఓటుహక్కు వినియోగించుకోవచ్చన్నారు. రంపచోడవరం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. సమావేశంలో రంపచోడవరం తాసిల్దార్ ఎ.కృష్ణజ్యోతి, డిప్యూటీ తాసిల్దార్లు శ్రీధర్, శివ, రాజు, విశ్వనాథ్, బాలాజీ, చైతన్య, సరిత, సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయానికి, ప్రజాభిమానానికి దగ్గరగా

# వైఎస్ఆర్‌సీపీ మ్యానిఫెస్టో

- జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు మరోసారి సీఎం చేయడం ఖాయం
- **రాష్ట్రంలో 17 శాతానికి పెరిగిన స్థూల ఉత్పత్తి (జీ.ఎస్.డీ.పీ)**
- **12 శాతం నుంచి 4.2 శాతానికి తగ్గిన పేదరికం**
- **ఇది సీఎం జగన్ సమర్థపాలనకు, ఆర్థిక పురోగతికి నిదర్శనం – డాక్టర్ అనుసూరి పద్మలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజలను మభ్యపెట్టని మ్యానిఫెస్టో వైఎస్ఆర్ సీపీ మ్యానిఫెస్టో అని ఆపార్టీ వైద్య విభాగం తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత హర్షం వ్యక్తంచేశారు. వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2024 ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజాభిప్రాయానికి, ప్రజాభిమానానికి దగ్గరగా ఉందని అన్నారు.2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినవి,చెప్పనివి కూడా జగన్ 99 శాతం అమలు చేశారని కొనియాడారు.ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉన్ననేతమాయమాటలు చెప్పలేరు.డంకాలు కొట్టరు.చేయగలిగేవే చెబుతారు.సాధ్యమయ్యేవే చేస్తామంటారు. చేసి చూపించిన వాటినే మరింత పెంచి చేస్తామంటారు.అందుకే జగన్ అంటే ప్రజలకు నమ్మకం.ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని అంతా నమ్ముతున్నారు. ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన రాష్ట్ర ప్రజల్లో ఇప్పటికే నూరు శాతం సంతృప్తస్థాయి ఉందని డాక్టర్ పద్మలత తెలిపారు.గత 5 సంవత్సరాల్లో రాష్ట్రంలో 17 శాతానికి పెరిగిన స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ),తగ్గిన పేదరికపు సూచిక(12 నుండి4.2) సీఎం జగన్ విజయవంతమైన పాలనకు రాష్ట్ర ఆర్థిక పురోగతికి నిదర్శనమని డాక్టర్ పద్మలత పేర్కొన్నారు.2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇప్పటికే చేసి చూపించిన సంక్షేమ పథకాలకు కేటాయించిన మొత్తాన్ని మరింత పెంచి అమలు చేస్తానంటున్నారు.ప్రస్తుతం రూ.75 వేలు ఉన్న చేయూత పథకం 2024 ఎన్నికల తర్వాత లక్షా యాభై వేలకు పెంపు, అమ్మ ఒడి పథకం రూ.15 వేలు ఉంటే ఈసారి మళ్ళీ అధికారంలోకి రాగానే అమ్మ ఒడికి రూ.17 వేలు ఇస్తానని మ్యానిఫెస్టోలో సీఎం జగన్ ప్రకటించారని గుర్తుచేశారు. అవ్వ తాతల పెన్షన్ రూ.3 వేల నుంచి రూ.3,500 కు పెంచారని,రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచారని,ఈసారి కౌలు రైతులకు కూడా వర్తిస్తుందని సీఎం జగన్ ప్రకటించడం హర్షణీయమన్నారు.వాహన మిత్రను ఐదేళ్ళలో రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచారని పేర్కొన్నారు.వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద రూ.3 లక్షలు ఇస్తారని తెలిపారు.మత్స్యకార భరోసాకింద ఐదేళ్ళలో రూ.50 వేలు,ఈబీసీ నేస్తం రూ.45 వేల నుంచి రూ.లక్షా ఐదు వేలకు పెంచారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ ఐదేళ్ళ సంక్షేమ పథకాలతో ప్రజలు జీవన ప్రమాణాలు పెంచిన సీఎం జగన్ 2024 ఎన్నికల్లో గెలిచి సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించాలని భావిస్తున్నారని, అందుకు తగినట్లుగానే మ్యానిఫెస్టో రూపకల్పన చేశారని డాక్టర్ అనుసూరి పద్మలత అన్నారు. ఓట్లు కొల్లగొట్టడం కోసం అమలు పరచడానికి సాధ్యం కాని మేనిఫెస్టో చాలామంది అధినేతలు ప్రకటిస్తారని, అవి వినడానికి మాత్రమే సంతృప్తినిస్తాయి కానీ, ఆచరణలో మాత్రం చేతులు ఎత్తేసిన చరిత్ర గత ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు గారిది అనే విషయం ప్రజలు అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు.సంపద సృష్టించాను అనే చంద్రబాబు నాయుడు గారు ఆ సంపద రాష్ట్ర ప్రజలకు అక్కరకురాకుండా పోయిందని తెలుసుకుంటే బావుండును.ఈ సంగతి ప్రజలు గ్రహించారు.అందుకే ఆంధ్రప్రదేశ్ కు మరోసారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

